వాస్తవాలు పలుకు DD9 వార్త

తెలుగు దినపత్రిక

గురువారం 04-06-2026


## అంబేద్కర్ భవనం ను కాపాడాలి

- Sc కమ్యూనిటీ హాల్ గురించి తహసీల్దార్ ను కలిసిన తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు. యెంపెల్లి వీరాస్వామి
- అంబేద్కర్ సంఘం మంగపేట మండల అధ్యక్షులు బసరికాని హరికృష్ణ అంబేద్కర్ సంఘం సబ్ డివిజన్ అధ్యక్షులు.

3





# పగవాడైనా ప్రశంసించాల్సిందే...

## శభాష్ పవన్ కళ్యాణ్..!

- రెండు రాష్ట్రాల్లో వైరల్ అవుతున్న వ్యాఖ్యలు
- తెలంగాణ ఆత్మగౌరవాన్ని గౌరవించిన జనసేనాని
- ఐకమత్యాన్ని చాటిన స్పీచ్
- "తెలంగాణ ప్రజలు వద్దనుకుంటే ఎవ్వరూ తిరగలేరు" అంటూ హెచ్చరిక
- సోషల్ మీడియా ట్రెండింగ్ లో పవన్ వ్యాఖ్యలే
- ట్వీట్లు.. పోస్టులు.. డిబేట్లతో హోరెత్తిన సోషల్ మీడియా

2

తెలంగాణ రాజకీయాల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన తాజా ప్రసంగం ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ హాట్ టాపిక్ గా మారింది. రాజకీయ విమర్శలు, ప్రాంతీయ చర్చలు, సోషల్ మీడియా వాదోపవాదాల మధ్య పవన్ కళ్యాణ్ మాట్లాడిన తీరు మాత్రం అనేక మందిని ఆలోచింపజేస్తోంది.

డిడి9 వార్త పొలిటికల్ బ్యూరో హైదరాబాద్

## ఈసాలతక్కలపల్లిలో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు

- పాల్గొన్న-ఎమ్మెల్యే మక్కన్ సింగ్.
- ఆయిల్ ఫామ్ పంటతో రైతులకు రెట్టింపు ఆదాయం - అగ్రికల్చర్ అధికారి బండి ప్రమోద్ కుమార్.

4



## ఉపాధిహామీ పథకంను సద్వినియోగం చేసుకోవాలి

- 125 రోజుల పని చేస్తున్నా కూలీ లకు మజ్జిగ ప్యాకెట్ లను పంపిణీ
- తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య..

3






# పగవాడైనా ప్రశంసించాల్సిందే...

## శభాష్ పవన్ కళ్యాణ్..!

- రెండు రాష్ట్రాల్లో వైరల్ అవుతున్న వ్యాఖ్యలు
- తెలంగాణ ఆత్మగౌరవాన్ని గౌరవించిన జనసేనాని
- కట్టే కాలెంత వరకు కళ్యాణ్ గారితోనే" అంటూ ఎమోషనల్ వ్యాఖ్య
- ఐకమత్యాన్ని చాటిన స్పీచ్
- "తెలంగాణ ప్రజలు వద్దనుకుంటే ఎవ్వరూ తిరగలేరు" అంటూ హెచ్చరిక
- సోషల్ మీడియా ట్రెండింగ్ లో పవన్ వ్యాఖ్యలే
- ట్వీట్లు.. పోస్టులు.. డిబేట్లతో హోరెత్తిన సోషల్ మీడియా

**తెలంగాణ రాజకీయాల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన తాజా ప్రసంగం ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ హాట్ టాపిక్ గా మారింది. రాజకీయ విమర్శలు, ప్రాంతీయ చర్చలు, సోషల్ మీడియా వాదోపవాదాల మధ్య పవన్ కళ్యాణ్ మాట్లాడిన తీరు మాత్రం అనేక మందిని ఆలోచింపజేస్తోంది.**

**డిడి9 వార్త పొలిటికల్ బ్యూరో హైదరాబాద్**

నాది భారతదేశం భారతదేశం లో తెలంగాణ భాగమే ..." అంటూ పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అవుతున్నాయి. తెలంగాణ ఆత్మగౌరవాన్ని గౌరవిస్తూ, అదే సమయంలో దేశ సమగ్రతను కాపాడే విధంగా ఆయన మాట్లాడిన తీరు పలువురిని ఆకట్టుకుంది. ప్రత్యేకంగా తెలంగాణ ప్రజల శక్తిని ప్రస్తావిస్తూ... తెలంగాణ ప్రజలు వద్దు అనుకుంటే ఏ ఒక్కరు కూడా ఇక్కడ తిరగలేడు... అని పవన్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ కోణంలో కాకుండా తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని గుర్తించిన వ్యాఖ్యలుగా చాలామంది విశ్లేషిస్తున్నారు. ఇప్పటి వరకు పవన్ కళ్యాణ్ పై తీవ్ర విమర్శలు చేసిన వారు కూడా ఈ ప్రసంగం తర్వాత ఆయన సంయమనాన్ని ప్రశంసిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. మొత్తం ప్రసంగంలో ఒక్క మాట కూడా తప్పుగా, ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా మాట్లాడటం ఇప్పుడు ప్రధాన చర్చగా మారింది. "పవన్ ప్రసంగంలో రాజకీయ కోణాన్ని భూతద్దంలో వెతికినా దొరకదు..." అంటూ సోషల్ మీడియాలో అనేక పోస్టులు వైరల్ అవుతున్నాయి. ప్రజాస్వామ్యంలో చివరి నిర్ణయం ప్రజలదేనని, "ప్రజల నిర్ణయాన్ని శిరసావహించాలి..." అంటూ పలువురు నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా కామెంట్లు చేస్తున్నారు. తెలంగాణ – ఆంధ్ర ప్రాంతీయ చర్చలను పక్కన పెడితే ప్రజా తీర్పే ముఖ్యం కదా అనే భావన పరోక్షంగా వ్యక్తం చేసినట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అదే సమయంలో తెలంగాణ రాజకీయ చరిత్రను ప్రస్తావిస్తూ సోషల్ మీడియాలో పలు ప్రశ్నలు చక్కర్లు కొడుతున్నాయి.

"తెలంగాణ ఇచ్చిన వెంటనే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఎందుకు పట్టం కట్టలేదు...?"

**బీఆర్ఎస్ ను ప్రజలు ఎందుకు ఓడించారు...?"**

తెలంగాణ ప్రజలు పిలిస్తేనే పవన్ కళ్యాణ్ వచ్చానని అంటూ ప్రజలు చర్చిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రాంతీయత కంటే ప్రజాభిప్రాయమే కీలకమనే అంశాన్ని పవన్ ప్రస్తావించడం జనసేన శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది భావిస్తున్నారు.

**"రేవంత్ రెడ్డి సీఎం కావాలనేది ప్రజాభిప్రాయం..."**

అని పేర్కొంటూ రాజకీయాల్లో ప్రజల తీర్పే అంతిమమని పవన్ స్పష్టం చేశారు. "కాంగ్రెస్ తెలంగాణలో పుట్టలేదు కదా... మరి ఎలా పరిపాలిస్తోంది అని అడుగుతారా...? అడగలేరు కదా ప్రజలు ఎన్నుకున్నారు అంతిమ తీర్పు ప్రజలదే అన్న వ్యాఖ్యలు సైతం బాగా వైరల్ అవుతున్నాయి

అలాగే ఆయన చెప్పిన చారిత్రక ఉదాహరణలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రియాంక గాంధీని వయనాడ్ ప్రజలు గెలిపించారని... ఇందిరా గాంధీ మెదక్ నుంచి పోటీ చేశారని... పీవీ నరసింహారావు నంద్యాల నుంచి పోటీ చేశారని గుర్తుచేస్తూ భారతదేశ రాజకీయాలు ఎప్పుడూ ప్రాంతాలకు అతీతంగా సాగాయని పవన్ వివరించారు.

**అంతేకాదు...**

"కేసీఆర్ ఆంధ్రప్రదేశ్ లో పార్టీ పెట్టినప్పుడు మేము స్వాగతించాం తప్ప విమర్శించలేదు..." అని పవన్ కళ్యాణ్ చెప్పిన వ్యాఖ్యలకు కూడా రెండు రాష్ట్రాల్లో పాజిటివ్ స్పందన కనిపిస్తోంది. ఈ ప్రసంగం తర్వాత సోషల్ మీడియా మొత్తం పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలతో నిండిపోయింది. ట్వీట్లు, ఫేస్ బుక్ పోస్టులు, యూట్యూబ్ డిబేట్లు, రాజకీయ విశ్లేషణలు... ఎక్కడ చూసినా ఇదే చర్చ కొనసాగుతోంది. కొంతమంది పవన్ వ్యాఖ్యలను ప్రశంసిస్తుండగా, మరికొందరు విమర్శిస్తున్నారు. అయితే ఒక విషయం మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. పవన్ కళ్యాణ్ ఎక్కడ మాట్లాడినా... ఎప్పుడు మాట్లాడినా... ట్రెండ్ సెట్ చేయడం వైరల్ అవ్వడం,ట్రెండింగ్ లో ఉండడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.





# ఉపాధిహామీ పథకంను సద్వినియోగం చేసుకోవాలి

- **125 రోజుల పని చేస్తున్నా కూలీ లకు మజ్జిగ ప్యాకెట్ లను పంపిణీ**
- **తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య..**



**మంగపేట జూన్ 03డీడీ 9 వార్త**

ఉపాధిహామీ పథకంను సద్వినియోగం చేసుకోవాలి అని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు బుధవారం మంగపేట మండలం కమలాపురం గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా కూలి పనులకు వచ్చిన గ్రామ ప్రజలు కూలీలతో మాట్లాడి పలు సమస్యలు తెలుసుకుని అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని వేసవికాలం దృష్టిలో పెట్టుకొని అందరూ కూడా పలు జాగ్రత్తలు తీసుకొని చల్లగా ఉన్న సమయంలో ఉపాధి హామీ పథకం వినియోగించుకొవాలి అని సూచించారు అదేవిధంగా ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా అందరూ కూడాపనిని వినియోగించుకోవడం వలన 40 శాతం ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా సిసి రోడ్ల మంజూరు కూడా జరుగుతుందని వారికి తెలియజేశారు. అదేవిధంగా ప్రజా ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతున్న కొందరికి సంక్షేమ పథకాలు అందరం లేదని కొందరు అంటున్నారు ఇందిరమ్మ ఇల్లు కావచ్చు, పించన్ కావచ్చు, ఉచిత కరెంట్ కావచ్చు, రైతు బోనస్ కావచ్చు ఈ పథకాల అర్హత కలిగిన వారు లబ్ధి పొందని వారు ఆయా శాఖల కార్యాలయంలో మరొకసారి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచిస్తూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు కచ్చితంగా అందించే విధంగా అధికారులతో సూచిస్తామని తెలియజేశారు

ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పెద్ది నరసింహారావు, ఆత్మ డైరెక్టర్ ఇనుగాల కవిత,మండల మహిళా ప్రధాన కార్యదర్శి చింత చంద్రావతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మల రాంబాబు ,తోట అశోక్, కోల శివ, అబ్బాస్ రాజు, ఎండి మహిముద్, సదానందం, గ్రామ మహిళా ప్రధాన కార్యదర్శి వడ్లకొండ భాను, మహిళా నాయకురాలు,

గోమాస పద్మ, గ్రామపంచాయతీ కార్యదర్శి సిహెచ్ రంజిత్ కుమార్, సంబంధిత అధికారులు, మరియు జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల,గ్రామ నాయకులు,మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

---

# Sc కమ్యూనిటీ హాల్ గురించి తహసీల్దార్ ను కలిసిన తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు

- **అంబేద్కర్ భవనం ను కాపాడాలి.***
- **యెంపెల్లి వీరాస్వామి***
- **అంబేద్కర్ సంఘం మంగపేట మండల అధ్యక్షులు***
- **బసరికాని హరికృష్ణ అంబేద్కర్ సంఘం సబ్ డివిజన్ అధ్యక్షులు.**



**మంగపేట జూన్ 03డీడీ 9 వార్త**

తెలంగాణ అంబేద్కర్ సంఘం మంగపేట మండల అధ్యక్షులు యెంపెల్లి వీరాస్వామి, ప్రధాన కార్యదర్శి బోడ రామచంద్రయ్య ఆధ్వర్యంలో మంగపేట మండల కేంద్రంలోని sc కమ్యూనిటి హాల్ విషయం లో మంగపేట తహసీల్దార్ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మంగపేట మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులలో భాగంగా సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ మరియు గోదావరి కరకట్టకు వేసిన రోడ్డు వలన సరైన డ్రైనేజి వ్యవస్థ లేక వర్షం పడితే నీరు నిలిచి భవనం కూలిపోయే ప్రమాదం ఉండడం వలన రక్షణ చర్యల గురించి తహసీల్దార్ కలిసి వివరించడం జరిగింది. తహసీల్దార్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిస్కారం కొరకు చర్యలు తీసుకోమని చెప్పడం జరిగింది.విషయం చెప్పిన వెంటనే స్పందించినందుకు తహసీల్దార్ కు అంబేద్కర్ సంఘం మంగపేట మండల కమిటీ పక్షాన ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అంబేద్కర్ సంఘం మంగపేట మండల నాయకులు గులగాట్టు విజయరావు, గాజర్ల రాజు, జాడి సాంబశివరావు, బసరికాని నాగార్జున, నర్సింహారావు,గుగ్గిళ్ల సురేష్, అంబేద్కర్ సంఘం కమలాపురం గ్రామ అధ్యక్షులు దాసరి బుజ్జి, తిమ్మంపేట గ్రామ అధ్యక్షులు దుర్గం శివప్రసాద్, దుర్గం బిక్షపతి పాల్గొన్నారు.

---

# లైన్ ఎరేక్షన్ పనుల నేపథ్యంలో "నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత"

- **ప్రజలు సహకరించాలి : లైన్ ఇన్‌స్పెక్టర్ దండు రామ్‌చందర్**

**గోవిందరావుపేట,జూన్ 3( డి డి 9 వార్త)**

పసర గ్రామంలో విద్యుత్ లైన్ ఎరే క్షన్ పనులు చేపట్టనున్న నేపథ్యంలో జూన్ 4న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు లైన్ ఇన్‌స్పెక్టర్ దండు రామ్‌చందర్ తెలిపారు.

మెయిన్ రోడ్డులోని సూపర్ మార్కెట్ నుంచి సమ్మక్కసారక్క వాటర్ ప్లాంట్ వరకు, అలాగే పోస్ట్ ఆఫీస్ గల్లి, గడ్డం పూలమ్మ గల్లి ప్రాంతాల్లో విద్యుత్ లైన్ ఎరేక్షన్ పనులు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పనుల కారణంగా నిర్ణీత సమయంలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని చెప్పారు.



అదేవిధంగా పనులు కొనసాగుతున్న సమయంలో పసర గ్రామంలో అప్పుడప్పుడు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడి కరెంటు రావడం, పోవడం జరిగే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకుని విద్యుత్ శాఖకు సహకరించాలని లైన్ ఇన్‌స్పెక్టర్ దండు రామ్‌చందర్ విజ్ఞప్తి చేశారు.

---

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం,రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జి నియామకం

- **ఆకుల స్వామి వివేక్ పటేల్ నియామకం.**



**డిడి9వార్త / పెద్దపల్లి జూన్ 4:**

పెద్దపల్లి జిల్లాకు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు ఆకుల స్వామి వివేక్ పటేల్‌కు తెలంగాణ ఉద్యమకారుల ఫోరంలో కీలక బాధ్యతలు దక్కాయి. ఆయనను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర సోషల్ మీడియా ఇన్‌చార్జిగా, అలాగే పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జిగా నియమిస్తూ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఒరగంటి ఆనంద్ నియామక పత్రాన్ని అందజేశారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆకుల స్వామి వివేక్ పటేల్ విశిష్ట పాత్ర పోషించారు. జేఎన్‌టీయూహెచ్ జేఏసీ రాష్ట్ర కన్వీనర్‌గా పనిచేస్తూ విద్యార్థి ఉద్యమాలను ముందుండి నడిపించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన అనేక ఆందోళనలు, నిరసన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. తెలంగాణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో నిర్వహించిన పార్లమెంట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొని ఉద్యమకారుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారు.

తెలంగాణ ఉద్యమకారుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం ఆయన చేస్తున్న కృషిని గుర్తించిన ఫోరం నాయకత్వం ఈ బాధ్యతలను అప్పగించింది. ఈ సందర్భంగా ఆకుల స్వామి వివేక్ పటేల్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారుల హక్కుల సాధన, సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన ఫోరం రాష్ట్ర నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఫోరంలో కీలక బాధ్యతలు దక్కడం పట్ల తెలంగాణ ఉద్యమకారులు, మిత్రులు, అభిమానులు ఆకుల స్వామి వివేక్ పటేల్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

---

# ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు...

- **నాయకులతో కలిసి కేక్ కట్ చేసిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు..**

**అశ్వరావుపేట:జూన్ 03(డిడి 9 వార్త)**

అశ్వారావుపేట (నియోజకవర్గం),దమ్మపేటలో తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, ట్రబుల్ షూటర్,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.*అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు * నాయకులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. దారా యుగంధర్, గాజుబోయిన యేసు బాబు, బుడే, అబ్దుల్ జిన్నా, పెద్దగొల్ల గూడెం ఉప సర్పంచ్ రామకృష్ణ ,కాసిని శ్రీను, దమ్మపేట వార్డ్ మెంబర్లు దారా రాము, గోళ్ళ భవనీ కృష్ణ యాదవ్,ఉయ్యాల లక్ష్మీ నారాయణ ,రూపా రాం బాబు,తాళ్ళ వెంకటేశ్వరరావు, పెద్దగోళ్ళగూడెం వార్డ్ మెంబర్ మేడి వెంకటరావు,మద్దెల పుల్లారావు,వెలుగోటి మహేష్,దండాబత్తుల కాంతారావు ,పోలరాజు,వెంకన్న, ప్రసాద్, శేషాద్రి,లక్ష్మయ్య,కృష్ణ,భూక్యా రాజు, వినోద్,చిక్కాల రవీందర్,రావుల భద్ర మొదలైన ముఖ్య నాయకులు పాల్గొన్నారు,





## హెచ్‌పీసీఎల్‌లో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**డిడి9వార్త / రామగుండం జూన్ 4:**

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం కుందనపల్లి వద్ద ఉన్న హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్)ను సందర్శించి,సంస్థలో అమలు చేస్తున్న భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా భద్రతా చర్యలు,సెక్యూరిటీ వ్యవస్థ,సిబ్బంది విధుల నిర్వహణ,సీసీ కెమెరాల పనితీరు, అగ్నిప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు,అత్యవసర పరిస్థితుల్లో పాటించాల్సిన జాగ్రత్తలు,మాక్ డ్రిల్స్ నిర్వహణ తదితర అంశాలపై మేనేజర్ మనీష్‌ను అడిగి తెలుసుకున్నారు. సంస్థ పరిధిలో భద్రతా ప్రమాణాలను ఎప్పటికప్పుడు పటిష్టంగా అమలు చేయాలని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సిబ్బంది ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని సూచించారు.అలాగే సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశించారు. సంస్థకు సంబంధించిన వాహనాల డ్రైవర్లు రోడ్డు భద్రతా నిబంధనలను తప్పని సరిగా పాటించాలని,మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అతివేగంగా వాహనాలు నడపకుండా ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా అనుసరించాలని సూచించారు. సంస్థలో ఎదురవుతున్న సమస్యలు, భద్రతాపరమైన అంశాలపై సంబంధిత అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్న పోలీస్ కమిషనర్,పరిశ్రమల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రమాదాల నివారణకు అన్ని విధాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## భద్రాచలంలో శ్రీ సీతారాముల వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దంపతులు





- **కళ్యాణం లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు**

**అశ్వరావుపేట:జూన్03 (డిడి 9వార్త)**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆది నారాయణ, వారి సతీమణి శ్రీమతి వరలక్ష్మి , కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ దర్శన కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా సాగింది.ఉదయం భద్రాచలం చేరుకున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దంపతులకు దేవస్థాన అధికారులు, అర్చకులు సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రధాన గర్భగుడిలో శ్రీ సీతారామ చంద్ర స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక అర్చనలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్వారావు పేట నియోజకవర్గ ప్రజల సుఖశాంతులు, రైతాంగ సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాలు, విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు, నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా పూజలు చేసినట్లు తెలిపారు. భద్రాచలం క్షేత్రం తెలుగు ప్రజల ఆధ్యాత్మిక జీవనంలో అత్యంత విశిష్ట స్థానం కలిగి ఉందని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. భక్తి, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన ఈ పవిత్ర క్షేత్రాన్ని దర్శించుకోవడం తమకు ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు భద్రాద్రి శ్రీరాముడి ఆశీస్సులు పొందేందుకు ఇక్కడికి వస్తారని, ఈ క్షేత్ర మహిమ దేశ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిందని చెప్పారు. దర్శనానంతరం ఆలయ వేద పండితులు ఎమ్మెల్యే దంపతులకు వేదాశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో కొద్దిసేపు గడిపిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధిగా అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజల ఆశయాలను నెరవేర్చడం తన ప్రధాన బాధ్యత అని, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూనే ఉంటానని తెలిపారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేసేందుకు దేవుని ఆశీస్సులు కోరుకున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, తాగునీరు, రహదారులు, విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని పేర్కొన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతం కావాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత పురోగతి సాధించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ దర్శన కార్యక్రమంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, అనుచరులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వానకొండయ్య గుట్టపై మైనింగ్ అనుమతులు రద్దు చేయాలి: ఎర్రబెల్లి

**జనగామ జూన్ 3(డిడి 9 వార్త) బ్యూరో**

దేవరుప్పుల మండలంలోని లకావత్ తండా పరిధిలో ఉన్న శ్రీ వానకొండయ్య లక్ష్మీ నరసింహస్వామి గుట్టను మైనింగ్ కార్యకలాపాల నుంచి రక్షించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

పవిత్ర క్షేత్రాన్ని మైనింగ్ మాఫియాకు అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించిన ఆయన, గుట్టపై మైనింగ్‌కు ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయాలని కోరారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే చర్యలను ప్రభుత్వం విరమించుకోవాలని, లేకుంటే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అలాగే కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న రైతుల ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.





## ఈసాలతక్కలపల్లిలో ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన సదస్సు లో పాల్గొన్నఎమ్మెల్యే

- **ఆయిల్ ఫామ్ పంటతో రైతులకు రెట్టింపు ఆదాయం - అగ్రికల్చర్ అధికారి బండి ప్రమోద్ కుమార్.**

**డిడి9వార్త / రామగుండం జూన్ 4:**

పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఈసాలతక్కలపల్లి గ్రామంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం పెంపుపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష ప్రత్యేక చొరవతో తక్కలపల్లి గ్రామంలో ఆయిల్‌పామ్ సాగుపై ఆసక్తి ఉన్న రైతులకు మొదటి విడతగా బోరుబావులు వేయించే కార్యక్రమాన్నిప్రారంభించేందుకు ముఖ్య అతిథిగా రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ, వ్యవసాయ శాఖ, భూగర్భ జలాల శాఖ, తిరుమల ఆయిల్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం పెంచేందుకు చేపట్టాల్సిన చర్యలపై ఈ సమావేశంలోచర్చించారు.ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ఆయిల్‌పామ్ సాగు లక్ష్యాన్ని నిర్ణీత గడువులోపు పూర్తి చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి" అని సంబంధితఅధికారులను ఆదేశించారు. రానున్న రోజుల్లో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ కూడా అందుబాటులోకి వస్తుందని, ప్రస్తుతం మార్కెట్లో ఆయిల్‌పామ్ గెలల ధర టన్నుకు రూ.23,852/ గా ఉందని తెలిపారు. 2022లో ఆయిల్‌పామ్ పంట వేసిన రైతులకు ఇప్పటికే దిగుబడి వస్తుందని ఆయన పేర్కొన్నారు.జిల్లా ఉద్యానవన శాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ, ఆయిల్‌పామ్ సాగు చేసే రైతులకు మొక్కలు, డ్రిప్ పరికరాలపై 90%, 80%, 70% సబ్సిడీతో ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోంది. ఆయిల్‌పామ్ సాగు చేయాలనుకునే రైతులకు ఉద్యానవన శాఖ నుండి అన్ని విధాలా సహకారం అందిస్తాం అని తెలిపారు. ఉద్యానవన శాఖ అధికారిణి జ్యోతి మాట్లాడుతూ పామాయిల్ పంటకు చీడపీడల బెడద తక్కువ. తుఫానులను సైతం తట్టుకొని పెరిగే మొండి జాతి మొక్క ఇది. ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న రైతులు అధిక లాభాలు పొందవచ్చు. పెద్దపల్లి జిల్లాలోని నేలలు ఆయిల్‌పామ్ సాగుకు అత్యంత అనుకూలం అని వివరించారు.తిరుమల ఆయిల్ కేన్ కంపెనీ సీఈఓ కేషు కళ్యాణ్ మాట్లాడుతూ ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.ఈ సమావేశంలో ఏ.ఎం.సి చైర్మన్ గడ్డం తిరుపతి, సర్పంచ్ బండి శ్రీనివాస్, ఉపసర్పంచ్ ఒడ్నాల జ్యోతి, మాజీ సర్పంచ్ ముక్కెర శ్రీనివాస్, వైస్ ఎంపీపీ ఏర్రం స్వామి, భూగర్భ జల శాఖ అధికారులు లావణ్య, సుజాత, మండల వ్యవసాయ అధికారిశ బండి ప్రమోద్ కుమార్, ఉద్యానవన శాఖ అధికారులు, తిరుమల ఆయిల్ కంపెనీ ఫీల్డ్ స్టాఫ్ ప్రశాంత్, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.




# నేరాల నియంత్రణకు టెక్నాలజీ వినియోగంతో మంచి ఫలితాలు

- తెలంగాణ ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు..

**డిడి9వార్త / పెద్దపల్లి జూన్ 4:**

పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ప్రహరీ గోడను మరియు శాంతి భద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలను బుధవారం రోజున సీపీ, డీసీపీ,ఏసీపీ మరియు ప్రజా ప్రతినిధులు,పోలీస్ అధికారులతో కలిసి ప్రారంభించిన తెలంగాణ ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ..ముందుగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు కి స్వాగతం పలికిన పోలీస్ అధికారులు...తదుపరి పోలీస్ సిబ్బందికి సీపీ తో కలిసి హెల్మెంట్లను పంపిణి చేయడం జరిగింది...ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణ రావు మాట్లాడుతూ... దొంగతనాలు, హత్యలు ఇతరత్రా సంఘటనల్లో వెంటనే నిందితులను పట్టుకోవడంలో పోలీసులు టెక్నాలజీని బాగా వినియోగించుకుంటున్నారని అభినందించారు. ప్రజా పాలనలో శాంతి భద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెప్పారు. ఇందులో భాగంగా అవినీతికి తావు లేకుండా పోలీస్ అధికారులకు పోస్టింగులు ఇవ్వడం జరుగుతోందని స్పష్టం చేశారు. దీని వల్ల పోలీస్ స్టేషన్లలో అవినీతి అనేది లేకుండా పోయిందని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏం జరిగిందో అందరికీ తెలిసిందే అని ఆయన అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో పోలీసు అధికారులు, సిబ్బంది నేరాల నియంత్రణకు నిర్విరామ కృషి చేస్తున్నారని చెప్పారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నాలుగు పోలీస్ స్టేషన్లకు కొత్త భవనాలు నిర్మించనున్నట్టు చెప్పారు. అలాగే ఏసీపీ కార్యాలయానికి కూడా నూతన భవనానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు మరియు మున్సిపల్ చైర్మన్ మరియు కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచ్ లు మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా ఐఐటీ ర్యాంక్ 856 సాధించిన బానోత్ సుమంత్‌ను అభినందించిన ఎమ్మెల్యే పాయం..

**మణుగూరు.జూన్ 3 (డి డి 9వార్త)**



ఆల్ ఇండియా ఐఐటీ ప్రవేశ పరీక్షలో 856వ ర్యాంక్ సాధించి ప్రతిభ చాటుకున్న మణుగూరు మండలంలోని పైలెట్ కాలనీకి చెందిన బానోత్ సుమంత్‌ను పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందించారు. ఖమ్మంలోని శ్రీ చైతన్య కళాశాలలో విద్యనభ్యసిస్తున్న బానోత్ సుమంత్ జాతీయ స్థాయిలో 856వ ర్యాంక్ సాధించడం ఎంతో గర్వ కారణమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఎక్సలెంట్ పైలెట్ కాలనీ స్కూల్ పూర్వ విద్యార్థిగా సుమంత్ సాధించిన ఈ విజయం మణుగూరు ప్రాంతానికి, పినపాక నియోజకవర్గానికి మంచి గుర్తింపు తీసుకువచ్చిందన్నారు.ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు బానోత్ రవి, బానోత్ అరుణలను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అభినందిస్తూ, తమ కుమారుడి ఉన్నత విద్య కోసం వారు అందించిన ప్రోత్సాహం మరియు సహకారం ప్రశంసనీయమని అన్నారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించిన సుమంత్ ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కోరుతూ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సుమంత్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం శ్రీ చైతన్య కళాశాల బోటనీ లెక్చరర్ రావులపల్లి నరసింహారావు, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, అభిమానులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు

- - ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించిన భద్రాచలం డీఎస్పీ ఎం. అరుణ్ కుమార్

**భద్రాచలం టౌన్ , జూన్ 3 డిడి9 వార్త**




పట్టణంలో ట్రాఫిక్ సమస్యల నివారణకు ఆటో డ్రైవర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని భద్రాచలం డీఎస్పీ ఎం. అరుణ్ కుమార్ సూచించారు. బుధవారం స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ట్రాఫిక్ ఎస్సై పి. తిరుపతిరావు ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ మరియు హెచ్‌పీ పెట్రోల్ బంక్ ఆటో యూనియన్ డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా మైనర్ డ్రైవింగ్, సరైన నంబర్ ప్లేట్లు లేకపోవడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడం వంటి ఉల్లంఘనలు తీవ్రమైన నేరాలని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, వాహనాలు నడుపుతూ సెల్‌ఫోన్‌లో మాట్లాడటం, వేగంగా మరియు అజాగ్రత్తగా (ర్యాష్ డ్రైవింగ్) వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని ఆయన హెచ్చరించారు. వాహనాలకు అవసరమైన ధృవీకరణ పత్రాలను ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన డ్రైవర్లను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



# నరసభాయ్ కుంట,పార్కుల అభివృద్ధిపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక దృష్టి

- మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో విస్తృత పర్యటన
- కుంటల సుందరీకరణ, పార్కుల అభివృద్ధి పనుల పరిశీలన
- నాణ్యతతో పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం

**రాజేంద్రనగర్,జూన్ 3 డిడి 9 వార్త**

రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టీ.ప్రకాష్ గౌడ్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో బుధవారం విస్తృతంగా పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు. జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డితో కలిసి బాబుల్‌రెడ్డి నగర్‌లోని నర్సభాయి కుంటను సందర్శించారు.

స్థానికుల వినతిపై కుంట పరిస్థితిని పరిశీలించిన ఎమ్మెల్యే,త్వరలోనే నర్సభాయి కుంటను సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.కుంట పరిసర ప్రాంతాలను ప్రజలకు ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం టీఎన్‌జీఓస్ కాలనీలో కొనసాగుతున్న పార్కు సుందరీకరణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. పనుల నాణ్యతపై అధికారులతో చర్చించి,నిర్దేశిత గడువులోపు వేగంగా పూర్తి చేయాలని సూచించారు.నియోజకవర్గంలో పార్కులు,కుంటల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని,ప్రజలకు మెరుగైన వాతావరణం కల్పించడమే లక్ష్యమని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, జీహెచ్‌ఎంసీ అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుంది: సర్పంచ్ నర్సింగ రామకృష్ణ

**జనగామ జూన్ 3 (డిడి 9వార్త ) బ్యూరో**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "మన ఊరు మన బడి" కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, డిజిటల్ విద్యా సౌకర్యాలు మెరుగుపడ్డాయని సర్పంచ్ నర్సింగ రామకృష్ణ అన్నారు. విద్యార్థులకు టిఫిన్, మధ్యాహ్న భోజనం, పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు ఉచితంగా అందుతున్నాయని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలపై మోజు విడిచి ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్ హెడ్మాస్టర్ రవీందర్, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కొలిపాక రవి–సునీత దంపతుల కుటుంబాన్ని పరామర్శించి నివాళులర్పించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు.జూన్ 3 (డి డి 9వార్త)**

నిన్న సిద్ధిపేట జిల్లాలో జరిగిన విషాదకర రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కొలిపాక రవి, సునీత దంపతుల మరణవార్త తెలుసుకున్న పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మణుగూరు మండలంలోని గుట్ట మల్లారం గ్రామంలో ఉన్న వారి నివాసానికి వెళ్లి పార్థివదేహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కొలిపాక రవి, సునీత దంపతుల అకాల మరణం అత్యంత విషాదకరమని, వారి కుటుంబానికి ఇది తీరని లోటని అన్నారు. ఈ దుర్ఘటన పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భగవంతుడు మృతుల ఆత్మలకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు. బాధలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎమ్మెల్యే పాయం ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాల విషయంలో తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు. గ్రామస్తులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై మృతులకు కన్నీటి నివాళులు అర్పించారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకోగా, అందరూ మృతుల కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, బంధుమిత్రులు మరియు గ్రామస్తులు పాల్గొని పార్థివదేహాలకు నివాళులర్పించారు.





## సింగరేణి లో నిలిచిన మెడికల్ బోర్డులు

# వెంటనే నిర్వహించాలని కోరుతూ..

- **టి బి జి కె యస్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన, అధికారులకు మెమొరాండాలు అందచేత.**

**మణుగూరు.జూన్ 3 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు

సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం ప్రతి నెలా రెండు మెడికల్ బోర్డులను నిరంతరాయంగా నిర్వహించి,కారుణ్య నియామకాల కోసం ఎదురుచూస్తున్న కార్మిక కుటుంబాలకు తక్షణమే న్యాయం చేయాలని కోరుతూ మణుగూరు టి బి జి కె యస్ ఆధ్వర్యంలో బుధవారం నాడు అన్ని గనులు,డిపార్ట్ మెంట్ ల పై కార్మికులు నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేసి సంబంధిత అధికారులకు మెమొరాండాలు అందచేసినట్టు సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ఊకంటి ప్రభాకర రావు, ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు తెలిపారు. కేంద్ర టిబిజికెయస్ ఇచ్చిన పిలుపులో భాగంగా కార్యక్రమం నిర్వహించి విజయవంతం చేసినట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బొగ్గు గని కార్మికులు దుమ్ము,ధూళి మధ్య ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేస్తూ అనేక ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని తెలిపారు. అనారోగ్య కారణాలతో విధులకు హాజరు కాలేకపోవడం వల్ల వేతనాలు కోల్పోయి అనేక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు.

గత అసెంబ్లీ ఎన్నికలు,సింగరేణి గుర్తింపు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్మికులకు ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు అమలు చేయలేదని ఆరోపించారు. ప్రతి నెల రెండు మెడికల్ బోర్డులు నిర్వహించి అధిక సంఖ్యలో కారుణ్య నియామకాలు కల్పిస్తామని ప్రకటించినప్పటికీ, గత 15 నెలలుగా ఒక్క మెడికల్ బోర్డు కూడా నిర్వహించలేదని విమర్శించారు. దీంతో వేలాది మంది కార్మికులు తమ వారసులకు ఉద్యోగాలు లభిస్తాయనే ఆశతో ఎదురుచూస్తున్నారని తెలిపారు.

కారుణ్య నియామకాలలో అవినీతి జరిగిందంటూ విజిలెన్స్ విచారణల పేరుతో కార్మికులను వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఈ సమస్యల పరిష్కారంలో కోల్‌బెల్ట్ ప్రాంత ప్రజాప్రతినిధులు, మంత్రులు,గుర్తింపు కార్మిక సంఘాలు తగిన పాత్ర పోషించడంలో విఫలమయ్యాయని అన్నారు. సింగరేణి సంస్థ పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న వారికి వెంటనే నియామక ఉత్తర్వులు జారీ చేయాలని, విజిలెన్స్,మారుపేర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.54 వేల కోట్ల బకాయిలను రాబట్టడంతో పాటు, పెర్క్స్‌పై కార్మికులు చెల్లించిన ఆదాయపు పన్ను మొత్తాలను తిరిగి చెల్లించాలని కోరారు. గైర్హాజరు పేరుతో కార్మికులను తొలగించవద్దని, ఇప్పటికే జారీ చేసిన తొలగింపు ఉత్తర్వులను ఉపసంహరించుకుని తిరిగి విధుల్లోకి అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణి భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్త బొగ్గు గనుల కేటాయింపుపై కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరపాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, మునిగేల నాగేశ్వర రావు సుద్దాల సంపత్ కుమార్, మస్తాన్, మురళీ కృష్ణ జంగం రాజ్ కుమార్, ఐ. శంకర్, సంజీవ రావు,అజ్మీరా అశోక్, యస్ రామారావు, వర్క్ షాప్ రెడ్డి, యం. వి శ్రీనివాస్, సర్వే నరేష్, గంగాధర్, డి వెంకట్, యు శ్రీనివాస్, అమీన్, కె. ప్రసాద్ మరియు గులాబీ శ్రేణులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జిడికె వన్ సి.హెచ్.పి పిట్టర్ కు బెస్ట్ అప్రిసియేషన్ సర్టిఫికెట్ ప్రధానం చేసిన ఆర్ జి1జి ఏఎం లలిత్ కుమార్

**డిడి9వార్త / రామగుండం జూన్ 4:**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం రాత్రి గోదావరిఖని జి.ఎం కాలనీ గ్రౌండ్ లో జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని సి.హెచ్.పి వన్ లో పిట్టర్ గా విధులు నిర్వహిస్తున్న మెగావత్ సర్దార్ కు బెస్ట్ అప్రిసియేషన్ సర్టిఫికెట్ ను ఆర్జీ వన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ కార్మికులు, ఉద్యోగులు రక్షణ తో కూడిన బొగ్గు ఉత్పత్తి ని సాధించి సంస్థ కు మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటూ తెలంగాణ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా వేడుకల్లో హాజరైన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆర్జీ వన్ అధికారులు రాంమోహన్ రావు, ఫైడీశ్వర్, గుర్తింపు సంఘం ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను, నాయకులు ఎస్ వెంకట్ రెడ్డి, సమ్మయ్య లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులకు విద్యను తాకట్టు పెడుతున్న బీజేపీ ప్రభుత్వం

**గోవిందరావుపేట, జూన్ 3 (డిడి 9 వార్త)**

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులు ములుగు జిల్లా గోవిందరావుపేటలోని పీఎస్ఏఆర్ గార్డెన్స్‌లో మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. రజనీకాంత్ అధ్యక్షత వహించారు.శిక్షణా తరగతులను ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ఎస్ఎఫ్ఐ పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. వీరయ్య ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగంలో మతోన్మాద, విభజనాత్మక విధానాలు పెరిగాయని, శాస్త్రీయ దృక్పథం, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించేందుకు విద్యార్థులు ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు. జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) పేరుతో విద్యా వ్యవస్థలో కేంద్రీకరణను పెంచుతూ రాష్ట్రాల హక్కులను హరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ప్రభుత్వ విద్యను బలహీనపరిచి కార్పొరేట్ సంస్థలకు విద్యను అప్పగించే విధానాలను విద్యార్థి సమాజం ప్రతిఘటించాలని అన్నారు.

ఎస్ఎఫ్ఐ పూర్వ రాష్ట్ర కార్యదర్శి బీరెడ్డి సాంబశివ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ మాత్రమేనని అన్నారు.గోవిందరావుపేటలో నిర్వహిస్తున్న ఈ శిక్షణా తరగతులు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలకు కొత్త స్ఫూర్తిని అందించాలని ఆకాంక్షించారు.

యూటీఎఫ్ ములుగు జిల్లా కార్యదర్శి రెడ్డి వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకు పరిమితం కాకుండా సమాజాన్ని అధ్యయనం చేయాలని, సామాజిక బాధ్యతతో ప్రజలకు నాయకత్వం వహించే వ్యక్తులుగా ఎదగాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యారంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని అన్నారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీలు, సీబీఎస్ఈ ఆన్‌స్క్రీన్ మూల్యాంకన విధానంలో తలెత్తిన గందరగోళం, విద్యార్థుల భవిష్యత్తుతో జరుగుతున్న నిర్లక్ష్యానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ పరిణామాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని కోరారు. విద్యా వ్యవస్థను కాపాడేందుకు, పారదర్శకమైన పరీక్షా విధానాలను అమలు చేయాలనే డిమాండ్‌తో ఎస్ఎఫ్ఐ దేశవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తుందని తెలిపారు.ఈ శిక్షణా తరగతుల్లో రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. శ్రీకాంత్, ములుగు జిల్లా అధ్యక్షులు జాగటి రవితేజ, జిల్లా కార్యదర్శి టి.ఎల్.రవి, రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాలు,చందు, రాకేష్,భాను ప్రకాష్,రాజు,జీవన్ , అరుణ్ సతీష్ కార్యకర్తలు పాల్గొన్నారు. విద్యారంగ సమస్యలు, సమకాలీన రాజకీయఆర్థిక పరిణామాలు, విద్యార్థి ఉద్యమాల చరిత్ర, సంస్థాగత నిర్మాణం వంటి అంశాలపై తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు.



# గోదావరిఖని కళా ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

- **ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే.**
- **ఆర్ జి -1జి ఏం డి.లలిత్ కుమార్ ఆధ్వర్యంలో వేడుకలు.**



**డిడి9వార్త / రామగుండం జూన్ 4:**

గోదావరి కళా ప్రాంగణంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ముఖ్య అతిథిగా హాజరైన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్,సింగరేణి ఆర్జీ1 జీఎం డి. లలిత్ కుమార్ ఆధ్వర్యంలో వేడుకలు ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు, సన్మానాలు ఆకట్టుకున్న స్టాళ్లు, ఫోటో గ్యాలరీ మరియు సాంస్కృతిక ప్రదర్శనలు రామగుండం:తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్థానిక గోదావరి కళా ప్రాంగణం, జీఎం కాలనీ గ్రౌండ్ నందు ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడము జరిగినది. రామగుండం ఏరియా 1 జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ ముఖ్యఅతిథిగా, మహంకాళి స్వామి రామగుండం కార్పొరేషన్ నగర మేయర్ విశిష్ట అతిథిగా మున్సిపల్ కార్పొరేషన్ హాజరయ్యారు.

ముందుగా ముఖ్యఅతిథి శ్రీ మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ మరియు అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సంతోషాన్ని పంచుకుంటూ అధికారులతో కలిసి ఒక భారీ కేకును కట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ... ఎందరో అమరవీరుల, త్యాగధనుల బలిదానాలు మరియు పోరాటాల వల్లే తెలంగాణ రాష్ట్రం సాకారమైందని గుర్తుచేశారు. ఎంతో కష్టపడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం భవిష్యత్తులో మరిన్ని అద్భుతమైన ఫలితాలను సాధిస్తూ, అన్ని రంగాల్లో మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ వేడుకల సందర్భంగా జీఎం కాలనీ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాళ్లు మరియు సింగరేణి ప్రగతిని ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీ సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, సేవా సమితి సభ్యులు, స్థానిక కళాకారులు ప్రదర్శించిన సాంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు పాఠశాల చిన్నారుల ఆటపాటలు అందరినీ ఎంతగానో అలరించాయి.

ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు, సన్మానం:

వివిధ గనులు మరియు డిపార్ట్మెంట్లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉత్తమ సింగరేణి ఉద్యోగులకు, అధికారులకు ముఖ్యఅతిథుల చేతుల మీదుగా ఘనంగా ప్రశంసా పత్రాలను అందజేసి సన్మానించారు. ఈ వేడుకలలో భాగంగాఒకరు కొత్తగూడెంలో జరిగే ప్రధాన వేడుకలలో శ్రీ జాంగేటి సమ్మయ్య (కన్వేయర్ ఆపరేటర్, GDK.1 సి ఎస్ పి ) , మరియు గోదావరిఖని వేడుకలలో చాట్ల చంద్రమోహన్ (ఈ.పి.ఆపరేటర్, జీడీకే,సీఎం (2సి 2ఏ &5)) ఉత్తమ ఉద్యోగులకు సన్మానం చేసి బహుమతులు అందజేయడం జరిగినది.అలాగే ఉత్తమ సేవా సమితి సభ్యులను కూడా ఈ సందర్భంగా ఘనంగా సత్కరించడము జరిగినది. ఇట్టి వేడుకల్లో సింగరేణి సేవా సమితి హాజీవన్ అధ్యక్షురాలు శ్రీమతి అనిత లలిత్ కుమార్, సుజయ్ ముజేందర్ , ఆర్ జి రీజియన్ జిఎం క్వాలిటీ, ఏఐటీయూసీ (ఏఐటీయూసీ ) డిప్యూటీ జనరల్ సెక్రెటరీ శ్రీ మడ్డి ఎల్లయ్య, ఎస్.ఓ టు జీఎం చంద్రశేఖర్, కోలా మల్లేష్ కార్యదర్శి సి.యం. ఓ. ఓ. ఎ. ఐ, సేవా జాయింట్ సెక్రెటరీ రజిత, లేడీస్ క్లబ్ సెక్రెటరీ శిరీష, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి లతో పాటు ఇతర ఉన్నతాధికారులు, అన్ని గనుల ఏజెంట్లు, వివిధ శాఖల అధికారులు, కార్మిక ప్రతినిధులు మరియు పట్టణ ప్రజలు భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# అత్యవసర వైద్య చికిత్సల కోసం రూ 6.50 వేల ఎల్ఓసి లు అందజేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

- **నిరుపేదల అత్యవసర వైద్య చికిత్సల కోసం ప్రభుత్వం అండగా ఉంటుందన్న పాయం.**

**మణుగూరు.జూన్ 3 (డి డి 9వార్త)**

పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులకు అండగా నిలుస్తున్నారు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. బూర్గంపాడు మండలం భాస్కర్ నగర్ కు చెందిన రాయల వీరాంజనేయులు కు రూ.3 లక్షల 50 వేల విలువ గల ఎల్ఓసి (LOC) పత్రాన్ని బుధవారం నాడు అందజేశారు. అలాగే అశ్వాపురం మండలం లోని సండ్రలబోడు గ్రామానికి చెందిన సీరపు అపర్ణ కు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం రూ.3 లక్షల విలువ గల ఎల్ఓసి (LOC) పత్రాన్ని క్యాంపు కార్యాలయం లో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద మరియు మధ్య తరగతి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య చికిత్సకు దూరం కాకుండా ప్రభుత్వం అనేక ఆరోగ్య సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు. ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అంశమని ఆయన పేర్కొన్నారు.లబ్ధిదారులకు ఈ సహాయం ఎంతో ఉపశమనం కలిగిస్తుందని ఆయన అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజా సంక్షేమమే తన ధ్యేయమని,అవసరమైన సమయంలో ప్రతి కుటుంబానికి అండగా నిలవడం ప్రజా ప్రతినిధిగా తన బాధ్యతగా భావిస్తున్నానని ఆయన పేర్కొన్నారు.

# గ్రామాభివృద్ధి పనులకు అనుమతుల పేరుతో ఆటంకాలు

**జనగామ జూన్ 3(డిడి 9వార్త ) బ్యూరో**



మట్టి వినియోగ నిబంధనలతో గ్రామాభివృద్ధికి అడ్డంకులు ప్రజా పాలన పేరుతో సర్పంచులను మోసం చేస్తున్నారని ఆగ్రహం సర్పంచ్ కొర్ర స్వరూప రాజేందర్ నాయక్ విమర్శ గ్రామాల అభివృద్ధికి అవసరమైన మట్టి వినియోగంపై అమలవుతున్న నిబంధనలు గ్రామపంచాయతీల పనితీరును దెబ్బతీస్తున్నాయని కుసుంబాయి తండ గ్రామపంచాయతీ సర్పంచ్ కొర్ర స్వరూప రాజేందర్ నాయక్ ఆరోపించారు. ప్రజా పాలన పేరుతో గ్రామస్థాయి ప్రజాప్రతినిధులను పక్కనపెట్టి అధికార యంత్రాంగం ఏకపక్షంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. గ్రామాల్లో రైతుల అవసరాలు, సీసీ రోడ్ల పక్కన లెవలింగ్ పనులు, ఇతర ప్రజా అవసరాల కోసం మట్టి వినియోగించాల్సి వచ్చినా అనుమతుల పేరుతో జాప్యం జరుగుతోందన్నారు. ప్రజలు ప్రత్యక్షంగా ఎన్నుకున్న సర్పంచ్‌లకు గ్రామ అవసరాలపై పూర్తి అవగాహన ఉన్నప్పటికీ, ప్రతి చిన్న పనికి అధికారుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి కల్పించడం సమంజసం కాదన్నారు. మట్టి వినియోగానికి డీడీలు, అనుమతులు తప్పనిసరి చేయడం వల్ల అభివృద్ధి పనులు నిలిచిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పరిస్థితులు తెలిసిన సర్పంచ్‌లను పక్కనపెట్టి నిర్ణయాలు తీసుకోవడం వల్ల గ్రామాభివృద్ధి దెబ్బతింటోందన్నారు. గ్రామ స్వయంపాలనను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం సర్పంచ్‌ల అధికారాలను కుదించే విధానాలు అవలంబించడం బాధాకరమన్నారు. మట్టి వినియోగానికి సంబంధించిన బాధ్యతలు గ్రామపంచాయతీలకే అప్పగించి, సర్పంచ్‌లకు తగిన అధికారాలు కల్పించాలని జిల్లా యంత్రాంగం, సంబంధిత అధికారులను కోరారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధుల అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.



# పేదలకు వైద్యం అందించడమే ప్రధాన లక్ష్యం: ఎమ్మెల్యే పల్లా

**జనగామ జూన్ 3(డిడి 9వార్త ) బ్యూరో**

రూ.12.34 లక్షల సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ జనగామ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం 37 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.12.34 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు నీలిమ హాస్పిటల్‌లోనూ ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. గత రెండున్నరేళ్లలో ఒక్క సీఎంఆర్ఎఫ్ దరఖాస్తు కూడా తిరస్కరణకు గురికాకుండా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ

**జనగామ జూన్ 3(డిడి 9వార్త ) బ్యూరో**

రఘునాథపల్లి , మండల కేంద్రంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి పెరుమాండ్ల వెంకటేశ్వర్లు (వెంకన్న) బుధవారం పరిశీలించారు. పనుల్లో నిమగ్నమైన కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



మండల ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి సోమేశ్వర్, సీనియర్ నాయకులు కల్పగూరి ప్రభాకర్, పీఏసీఎస్ డైరెక్టర్ మదనపల్లి వెంకటేశ్వర్లు, కార్మికులు పాల్గొన్నారు.